



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :126 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 10 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 126 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 10 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# హ్యూమన్ సైకాలజీ తెలియదా?

## టీటీడీ ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై చంద్రబాబు ఆగ్రహం

### తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం... కాంట్రాక్టు ఉద్యోగాలు

- తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట
- ఆరుగురి మృతి... 35 మందికి గాయాలు
- తిరుపతిలో చంద్రబాబు ప్రెస్ మీట్
- తిరుపతి తొక్కిసలాట ఘటనాస్థలిని పరిశీలించిన చంద్రబాబు
- పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్న
- భక్తులు పెరుగుతుంటే ఏం చేస్తున్నారని మండిపాటు
- పద్ధతి ప్రకారం పని చేయాలని హెచ్చరిక
- తమాషా అనుకోవద్దని సీరియస్ వార్నింగ్





పెన్ పవర్ డెస్క్:తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. నేడు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై నిప్పులు చెరిగారు. ఘటన స్థలిని స్వయంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదార్చారు. ఈ ఘటనలో ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసిన చంద్రబాబు... మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. ఈ సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు... కీలక నిర్ణయాలు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున టీటీడీ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని

వివరాలు 2లో..

## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

- తిరుపతిలో తొక్కిసలాట
- ఆరుగురు భక్తుల మృతి
- రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా బైరాగిపట్టెడ వెళ్లిన పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న వైనం



పెన్ పవర్ డెస్క్:విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... నేరుగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. తిరుపతిలో నిన్న రాత్రి పద్మావతి పార్కు వద్ద ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో... పవన్ కల్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు.పవన్ కాసేపట్లో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటన... చంద్రబాబుపై రోజా తీవ్ర వ్యాఖ్యలు

- చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా చావులే ఉంటాయన్న రోజా
- చంద్రబాబు, బీఆర్ నాయుడు, జిల్లా ఎస్పీలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్
- పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారని ప్రశ్న




వివరాలు 2లో..

## తిరుపతి ఘటనలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన సీఎం చంద్రబాబు

- తిరుపతిలో గత రాత్రి తొక్కిసలాట... ఆరుగురు భక్తులు మృతి
- పెద్ద సంఖ్యలో భక్తులకు గాయాలు
- క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన సీఎం చంద్రబాబు
- ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- అనంతరం మీడియా సమావేశం
- డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు

## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్



- సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్
- ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు లు, భద్రతా దళాల మధ్య గురువారం మరో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మూడు దళాల భద్రతా సిబ్బందితో కూడిన ఒక జాయింట్ టీమ్ యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపడుతోందని, ఈ క్రమంలో గురువారం ఉదయం కాల్పులు మొదలయ్యాయని తెలిపారు. డీఆర్ఎస్

వివరాలు 2లో..

## లండన్ కు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి



- లండన్ లో చదువుకుంటున్న జగన్ కుమార్తెలు
- కుమార్తె గ్రాడ్యుయేషన్ డేకు హాజరవుతున్న జగన్
- ఈ నెల 11 నుంచి 30 వరకు లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనకు అడ్డంకులు తొలగిపో యాయి. ఆయన లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతించింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు లండన్ కు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో

వివరాలు 2లో..

## నేడు తిరుపతికి సీఎం రేవంత్‌రెడ్డి..



సీఎం రేవంత్ రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ( జనవరి 10, 2025 ) సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకోనున్నారు. బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాట కలకలం రేపిన

వివరాలు 2లో..

## అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?

- చంద్రబాబు వైఫల్యం వల్లే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారన్న అంబటి
- టీటీడీ ఈవో, జేఈవోలకు టీడీపీకి సేవ చేయడమే ముఖ్యమని విమర్శ
- పవన్ ఇంతవరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న



వివరాలు 2లో..

## తిరుమల లడ్డూని రాజకీయం చేశారు... అందుకే ఇలా జరిగింది

- తిరుపతి ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్న అమర్ నాథ్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏం చెపుతారని ప్రశ్న



పెన్ పవర్ డెస్క్:తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తనదైన శైలిలో స్పందించారు. తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని... మృతి చెందిన కుటుంబాలకు

వివరాలు 2లో..

## అధికారికంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు.. ఏర్పాట్లకు సీఎస్ ఆదేశం



పెన్ పవర్ డెస్క్:జనవరి 16వ తేదీన మాజీ కేంద్రమంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83వ జయం తిని.... అధికారికంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. నెక్లెస్ రోడ్ లో

వివరాలు 2లో..

## సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

### బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట

- విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు
- హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి ఏపీకి వస్తున్న ప్రజలు
- విజయవాడలో బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ
- హైదరాబాద్ నుంచి విజయవాడకు భారీగా తరలివస్తున్న ప్రజలు

వివరాలు 2లో..



## తిరుపతి ఘటన ప్రమాదమా... కుట్రా... అనేది విచారణ జరుపుతున్నాం

- తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట
- ఆరుగురు భక్తుల మృతి
- మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఏపీ మంత్రుల బృందం
- ఘటనలో ఎవరి వైఫల్యం ఉందో సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందన్న అనిత

పెన్ పవర్ డెస్క్:తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతి చెందినవారి కుటుంబ సభ్యులను ఏపీ మంత్రుల బృందం ఈ మధ్యాహ్నం పరామర్శించింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ఘటన ప్రమాదమా, లేక ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా? అనేది విచారణ జరుపుతున్నామని

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా...

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది. ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే. అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!

# హ్యూమన్ సైకాలజీ తెలియదా?

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. ఆరుగురు మృతుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్యం మెరుగయ్యే వరకు వైద్య ఖర్చులు భరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గాయపడిన మరో 33 మందికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిన 35 మందికి తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షతగాత్రులను వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

తిరుపతిలో టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భక్తులు తిరుమలలో క్యూలైన్లలో ఉంటే దైవ చింతనలో గడుపుతారని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులకు పెంచారని, ఎందుకు పెంచారో తెలియదని అన్నారు. ఏదేమైనా, మొదటి నుంచి ఉన్న సంప్రదాయాలు మార్చడం మంచిదికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని అభిలషించారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలోనూ అపచారం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తిరుమల వెంకటేశ్వరస్వామి అంటే ప్రజల్లో భక్తి రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పవిత్ర పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకోవాలన్న భావన ప్రజల్లో అంతకంతకు పెరుగుతోందని తెలిపారు. పవిత్ర దినాల్లో దర్శనాలు సాఫీగా చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

గత నాలుగైదేళ్లుగా జరిగిన విషయాలన్నింటినీ ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామని... ప్రసాదాలు, అన్నదానం, కాటేజీలు... ఇలా అనేక అంశాలను సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పరంగా, అధికారుల పరంగా సామర్థ్యాలు పెంచుకోవాల్సి వస్తే, పెంచుకుంటామని అన్నారు. ఈవో శ్యామలరావుకో, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికో దీన్ని ఆపాదించలేమని, వాళ్లు ఎగ్జిక్యూటివ్ లుగా, ఈయన చైర్మన్ గా వచ్చారు అని వివరించారు. వాళ్లు వేరే వ్యవస్థల నుంచి ఇక్కడికొచ్చారని, వాళ్లు ఇంతకుముందు ఇలాంటి జాబ్ లు చేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే టీటీడీకి విభిన్నమైన కోణాలు ఉన్నాయని... ప్రజల మనోభావాలు, ఇతర సెంటిమెంట్లు ఉన్నాయని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

### హ్యూమన్ సైకాలజీ తెలియదా?

తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న ప్రదేశాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరకున్న చంద్రబాబు... అక్కడి నుంచి నేరుగా తిరుపతిలోని బైరాగిపట్టెడ వద్ద ఉన్న ప్రమాదస్థలికి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, అనిత, సత్యకుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా ఘటనకు గల కారణాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. టీటీడీ ఈవో, జేఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి అదుపులోనే ఉందని, గేటు తీసిన తర్వాతే తొక్కిసలాట జరిగిందని టీటీడీ ఈవో చెప్పగా... హ్యూమన్ సైకాలజీ ఎలా ఉంటుందో తెలియదా? అని ప్రశ్నించారు. 2 వేల మంది పట్టే స్థలంలో 2,500 మందిని ఎలా ఉంచారని అడిగారు. పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్నించారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని ప్రశ్నించారు. ఇంత అధికార యంత్రాంగం ఉండి కూడా టికెట్ల పంపిణీ సరిగా ఎందుకు చేయలేకపోయారని అడిగారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనాస్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ఏమీ జరగక ముందే చర్యలు తీసుకుంటే దాన్ని అడ్మినిస్ట్రేషన్ అంటారని... ప్రమాదం జరిగిన తర్వాత ఎంత చేస్తే మాత్రం ఏం ఉపయోగమని అన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అన్నారు. పద్ధతి ప్రకారం పని చేయాలని, పద్ధతి ప్రకారం పని చేయడాన్ని నేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషా అనుకోవద్దు అని మండిపడ్డారు. బాధ్యత తీసుకున్నవారు ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటన... చంద్రబాబుపై రోజా తీవ్ర వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:** టీటీడీ విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తిరుపతి తొక్కిసలాట ఘటన చోటుచేసుకుందని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా చావులే ఉంటాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల గతంలో గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగిందని అన్నారు. ఇప్పుడు తిరుపతిలో అలాంటి ఘటనే మరోసారి చోటుచేసుకుందని చెప్పారు. చంద్రబాబు అసమర్థ పాలనకు ఇది నిదర్శనమని అన్నారు.

సంధ్య థియేటర్ ఘటనతో అల్లు అర్జున్ కు సంబంధం లేకపోయినా ఆయనపై కేసు పెట్టారని... ఈ ఘటనలో చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, జిల్లా ఎస్పీలపై కేసులు పెట్టాలని రోజా డిమాండ్ చేశారు. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలేనని అన్నారు. సనాతన యోధుడినని చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంతమంది చనిపోతే హైందవ శంఖారావం నిర్వాహకులు ఎక్కడున్నారని అడిగారు. పీఠాధిపతులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# నేడు తిరుపతికి సీఎం రేవంత్‌రెడ్డి..

- మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో రేవంత్ పర్యటన టీటీడీ భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసింది. ఇదిలా ఉండగా.. వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతి ఏర్పాటు చేసిన టోకెన్ జారీ కేంద్రాల దగ్గర తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో 6 మంది మృతి చెందగా 40 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులకు హాస్పిటల్లో చికిత్స అందిస్తుండగా.. మృతదేహాలకు రుయా హాస్పిటల్లో పోస్టుమార్టం నిర్వహించారు.

ఈ ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తిరుమల వేంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల జారీ కౌంటర్ల వద్ద తొక్కిసలాట ఘటనలో పలువురు భక్తులు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని... వారి మృతికి సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానంటూ ట్వీట్ చేశారు సీఎం రేవంత్.

# సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

**పెన్ పవర్ డెస్క్:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో, ఏపీలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విజయవాడలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. నగరంలోని నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో విపరీతమైన రద్దీ నెలకొంది. ముఖ్యంగా, హైదరాబాద్ నుంచి విజయవాడకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోస్తా జిల్లాలకు, ఉత్తరాంధ్రకు వెళ్లేవారు ఎక్కువమంది ఉండడంతో అధికారులు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు 114 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని అధికారులు తెలిపారు. అటు, ప్రయాణికుల తాకిడితో రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.

# అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతి ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అధికారులను తిట్టి తన పనైపోయిందని చంద్రబాబు భావిస్తున్నారని... అధికారులపై కోపం చూపించి ఆయన సాధించింది ఏముందని ప్రశ్నించారు. నిర్లక్ష్యం ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. పవిత్రమైన ఏడు కొండలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అంబటి చెప్పారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర ప్రమాదం ఇదని అన్నారు. టీటీడీ ఈవో, జేఈవోలే ఈ ప్రమాదానికి కారణమని... వారికి టీటీడీకి సేవ చేయాలన్న దృక్పథం కన్నా టీడీపీకి సేవ చేయాలనే తపన ఎక్కువని చెప్పారు. గతంలో జగన్ తిరుమలకు వస్తానంటే పెద్దపెద్ద బోర్డులు పెట్టారని మండిపడ్డారు.

సనాతన ధర్మాన్ని కాపాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంతవరకు ఏం మాట్లాడలేదని సెటైర్లు వేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటేనే మృతుల ఆత్మలు శాంతిస్తాయని చెప్పారు.

# తిరుమల లడ్డూని రాజకీయం చేశారు... అందుకే ఇలా జరిగింది

- మొదటి పేజీ తరువాయి

రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూని రాజకీయం చేశారని... అందుకే ఇలాంటి విషాదకర ఘటనలు జరుగుతున్నాయని అందరూ అనుకుంటున్నారని అమర్ నాథ్ చెప్పారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని చెప్పారు.

ప్రధాని మోదీ భజన మానేసి.. తిరుపతిలో భక్తుల సౌకర్యాల మీద దృష్టి సారించి ఉంటే ఇన్ని ప్రాణాలు పోయేవి కాదని అమర్ నాథ్ అన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడే నాయకుడు పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. గతంలో సనాతన ధర్మ దీక్షను చేసిన పవన్... ఇప్పుడు ఏ దీక్ష చేస్తారో చూస్తామని అన్నారు. ఏపీకి మోదీ నిన్న ఎలాంటి హామీలు ఇవ్వలేదని విమర్శించారు. మెజార్టీ ప్రాజెక్టులన్నీ గతంలో చెప్పినవేనని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని అమర్ నాథ్ దుయ్యబట్టారు.

## తిరుపతి ఘటనలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన సీఎం చంద్రబాబు

తిరుపతి తొక్కిసలాట ఘటనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆసుపత్రిలో క్షతగాత్రులతో మాట్లాడిన అనంతరం సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులుగా ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేశారు. డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ, టీటీడీ సీఎస్ఓ శ్రీధర్ గౌతమిలను బదిలీ చేశారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు తమ నిర్ణయాలు వెల్లడించారు.

## అధికారికంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు.. ఏర్పాట్లకు సీఎస్ ఆదేశం

- మొదటి పేజీ తరువాయి

జైపాల్ రెడ్డి మెమోరియల్ స్ఫూర్తి స్థల్ లో సంబంధిత శాఖ అధికారులతో ఏర్పాట్లు చేయాలని %ఎవీణూ% కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు సీఎస్. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన దివంగత జైపాల్ రెడ్డి పేరును పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకానికి పెట్టాలని తెలంగాణ కేబినెట్ ఇటీవల నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

(డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ చేపట్టారని వివరించారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, తదుపరి సమాచారం అందాల్సి ఉందని అధికారి పేర్కొన్నారు.

కాగా, నవంబర్ నెల నుంచి ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. నక్సల్స్‌కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయితే, ఈ ఎన్‌కౌంటర్లకు ప్రతీకారంగా మావోయిస్టులు ఇటీవల భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఐఈడీతో పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 2026 నాటికి నక్సల్స్ రహిత్ దేశాన్ని ఆవిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనింది. ఈ క్రమంలో యాంటీ నక్సలైట్ ఆపరేషన్లు విస్తృతంగా జరుగుతున్నాయి.

## తిరుపతి ఘటన ప్రమాదమా... కుట్రా... అనేది విచారణ జరుపుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులకు ఎవరి వైఫల్యం కారణం అనేది సీసీ కెమెరా ఫుటేజి ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ ఘటనకు కారకులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని అనిత స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని తెలిపారు.

## లండన్ కు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

- మొదటి పేజీ తరువాయి

చదువుకుంటున్న సంగతి తెలిసిందే. తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును జగన్ కోరారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు 20 రోజుల పాటు లండన్ వెళ్లేందుకు అనుమతించింది. మరోవైపు, నిన్న హైకోర్టులో జగన్ కు ఊరట లభించింది. జగన్ పాస్ పోర్ట్ పొందేందుకు హైకోర్టు ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) జారీ చేసింది. ఐదేళ్ల కాలపరిమితితో జగన్ కు పాస్ పోర్ట్ ఇవ్వాలని సంబంధిత అథారిటీని ఆదేశించింది. ఎన్వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్ ను కొట్టేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.

## బాపట్ల మాజీ ఏఎంసీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు మనవడు పుట్టినరోజుకు ప్రముఖుల శుభాకాంక్షలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9:**
బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావిపూడి నాగమల్లేశ్వరరావు మనవడు యువన్ రెండవ పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే మంతెన అనంత వర్మ , బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు , తెలుగుదేశం పార్టీ నాయకులు మానవ విజేత మరియు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఎన్నో ఏళ్ల కల... నెరవేరనన్న వేళ..!

### ఏళ్లుగా ప్రారంభానికి నోచు కొని పందిళ్ళపల్లి హైస్కూల్ ఇండోర్ స్టేడియంను పరిశీలిం చిన మహేంద్రనాథ్

### స్టేడియంను వినియోగంలోకి తెచ్చేందుకు కార్యాచరణ ప్రకటించిన మహేంద్రనాథ్









**వేటపాలెం, జన వరి 09,పెన్ పవర్**
క్రీడాకారుల,క్రీడాభిమా నుల ఎన్నో ఏళ్ల కల.., టిడిపి చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ చొరవ తో, నెరవేరనున్న వేళ దగ్గరపడినట్లు స్పష్టం కావ డంతో, సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. చీరాల నియోజక వర్గ పరిధిలోని,వేటపాలెం మం డలం, పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రాంగణంలో, కొన్ని ఏళ్ళ క్రితం నిర్మించబడి, ప్రారంభానికి నో చుకోకుండా ఉన్న,ఇండోర్ స్టేడి యంను, ఇండోర్ స్టేడియం లో పల, శిథిలావస్థకు చేరిన ప్రాం గణాన్ని, టిడిపి చీరాల నియో జకవర్గ అధికారప్రతినిధి మద్దు లూరి మహేంద్ర నాథ్ పరిశీలిం చి, తక్షణమే స్పందించి,తగిన మరమ్మత్తుల కొరకు, సంబంధి త అధికారులకు, దిశా నిర్దేశం చేశారు. మరమ్మత్తుల అనంత రం, క్రీడా ప్రాంగణాన్ని, అంద రూ వినియోగించుకునే విధం గా, తగినకార్యాచరణ రూపొం దిస్తున్నట్లు ప్రకటించారు. ఇం డోర్ స్టేడియం ప్రాంగణంలో, సీసీటీవీ కెమెరా ఏర్పాటు చే యాలని, పందిళ్ళపల్లి గ్రామ సెక్రెటరీ కి ఆదేశాలు జారీచే శారు.తదనంతర మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, నాణ్యతతో ఆహారం అందించా లని,హెచ్.ఎం.ను ఆదేశించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు, ప్రశంసా పత్రాలను మహేందర్ నాథ్ చేతుల మీదుగా అందజే శారు.తొలుత హైస్కూల్ హెచ్. ఎం.పర్యవేక్షణలో, ఉపాధ్యా య సిబ్బంది ఆధ్వర్యంలో, ఎ న్.సి.సి.క్యాడెట్స్, విద్యార్థులు, టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్ కు, పూల జల్లులతో, గౌరవ వంద నం చేస్తూ, అత్యంత ఘన స్వా గతం పలికారు. కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## అఖండ ఫౌండేషన్ సేవలు నిరుపమానం

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి

### అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన కలెక్టర్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9:**
అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల జీవితాల్లో చీకట్లు పారదోలేందుకు గురువారం బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ జె వెంకట మురళి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మురళి మాట్లాడుతూ మనిషికి నయనం ప్రధానమని, బాలల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు అఖండ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్స్ పరికరాలకు బానిసలు అవుతున్నారని, ఈ కారణంగా కంటి సమస్యతోపాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. చిన్నారుల కోసం కంటి వైద్య శిబిరం నిర్వహించి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా పంపిణీ చేయడంపై జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అఖండ ఫౌండేషన్ అధ్య క్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టా మని, ఎవరు ఆపదలో ఉన్నా తాము ముందుంటామని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో టీవీలు, మొబైల్స్ వాడకం పెరిగిపోవడంతో చిన్న వయసులోనే కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాలలకు కంటి పరీక్షలతోపాటు కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, డి ఎం హెచ్ వో డాక్టర్ విజయమ్మ, బాపట్ల ఎమ్మార్వో సలీమా, మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు, రాజశ్రీ, పి టి మాస్టర్ కత్తి శ్రీనివాసరావు, అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, మర్రి అశోక్ చక్రవర్తి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9:**



అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవలసిన ముందస్తు భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శుక్రవారం వేకువ జాము నుండే దేవాలయాల వద్ద, పరిసర ప్రాంతాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులు తప్పని సరిగా క్యూ లైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. భక్తి శ్రద్ధలతో దేవాలయాలకు వచ్చు భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఒకరికొకరు తోపులాడుకోకుండా క్యూ పద్ధతి పాటిస్తూ దైవ దర్శనం చేసుకోవాలని తెలిపారు. సహజంగా దేవాలయాలకు వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు ధరించి వస్తుంటారని వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పరిసరాలలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగం ఇతర దేశాలకూ ఆదర్శం

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ - ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ డైరీ ఆవిష్కరణ
- విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జేఏసీతో సమావేశం - ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకం అమలులోనూ వైసీపీ మోసం

**పెన్ పవర్, జనవరి 9, అద్దంకి**
సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 సంక్షేమ డైరీని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహోన్నత వ్యక్తి స్ఫూర్తితో డైరీ ఆవిష్కరణలు వంటి మంచి కార్యక్రమాలు అసోసియేషన్ చేపట్టడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భారతదేశం అమలు చేస్తుంటే భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తితో అనేక దేశాలు తమ రాజ్యాంగాలను రచించుకోవడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వేళలా ఉద్యోగులకు సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నష్టాల ఊబిలోకి తోసి, నాశనం చేసిందని మంత్రి గొట్టిపాటి అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో సంస్కరణల అమలుతో విద్యుత్ శాఖను మరలా గాడిలో పెడుతున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థ పునర్వైభవం కోసం ఉద్యోగులూ తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. - ఉద్యోగులూ, వినియోగదారులూ గత వైసీపీ ప్రభుత్వ బాధితులే ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన పలు సమస్యలను కొందరు ఉద్యోగులు మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకు వచ్చారు.





దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఉద్యోగుల అభిప్రాయం మేరకు త్వరలోనే జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)తో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాల కోసం ధర్నాలు చేశారని, కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఉద్యోగస్తులకు ఆ సమస్య లేదని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ద్వారా బిల్లులు తగ్గే అవకాశం ఉన్నా ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టని వైసీపీ ప్రభుత్వం, కరెంటు బిల్లుల పేరిట వినియోగదారులపై భారీగా విద్యుత్ భారం మోపిందని గొట్టిపాటి విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందాల్సిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వైసీపీ ప్రభుత్వం మాయ చేసి వారిని మోసం చేసిందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి సమస్యలను అయినా వెంటనే పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వంలో చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు దాటినా కొన్ని ప్రాంతాల్లో ఇంకా విద్యుత్ అందుబాటులోకి రాలేదని, అటువంటి ప్రాంతాలకు కూడా పునరుత్పాదక విద్యుత్ ద్వారా వెలుగులు నింపుతున్నామని చెప్పారు. అటువంటి ఒక తండాలోని సుమారు 1550పైగా కుటుంబాలకు మొదటిసారి విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపిన మంత్రి గొట్టిపాటి శుక్రవారం తండాకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరీతో పాటు ఏపీ స్టేట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ విద్యుత్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్, ఏపీ ఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కేలండర్లతో పాటు టేబుల్ కేలండర్ ను కూడా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రిడ్ డైరక్టర్ ఏకేవీ భాస్కర్, హెచ్ ఆర్ డైరక్టర్ పి నవీన్ గౌతమ్, వీటీపీఎస్ ఓఅండ్ఎమ్ సీఈ టి నాగరాజు, వివిధ విభాగాలకు చెందిన సీఈలు పద్మ, సుజాత, శైలజతో పాటు అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్ శివకుమార్, కార్యదర్శి ఏవీ కిరణ్, డైరీ కమిటీకి చెందిన పీ సోలోమన్ రాజ్ తో పాటు పలువురు ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక కొరత సమస్య పరిష్కరించమని, టిడిపి నియోజక వర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్‌కు, కార్మికుల విజ్ఞప్తి

: తక్షణమే స్పందించి, రెండు రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మహేంద్ర నాథ్






**వేటపాలెం, జనవరి 09,పెన్ పవర్**

వేటపాలెం మండలం పందిళ్ళ పల్లి గ్రామంలో, జడ్పీ హైస్కూ ల్ ప్రాంగణంలో, ఇండోర్ స్టేడి యం పరిశీలించడానికి వచ్చిన మహేంద్ర నాథ్ కి, ట్రాక్టర్ల యూ నియన్ అధ్యక్షులు పులి హరి కృష్ణ ఆధ్వర్యంలో, వేటపాలెం మండలంలోని, ఇసుక మీద ఆధారపడ్డ కార్మికులు, చీరాల టిడిపి అధికార ప్రతినిధి మద్దు లూరి మహేంద్ర నాథ్ కు, సమ స్య పరిష్కరించమని కోరు తూ, వినతి పత్రం అందజేశా రు. ఇసుక కొరత వలన, ఎక్క డ నిర్మాణ పనులు, అక్కడే ఆగిపోవడంతో, చాలా ఇబ్బం ది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్పందిం చిన మహేందర్ నాథ్, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరి స్తానని,వాళ్లకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలకం బుల్లో డు, కోలా స్వాములు, బ్రహ్మ య్య, రాజు, వాసు, ప్రసాద్, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, కోలా ప్రసాద్, చంటి, కోలా సుబ్బారావు, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇప్పటి నుండే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదవాలి -ఉండవల్లి శ్రీదేవి






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9**

ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్గా ఉండవల్లి శ్రీదేవి తాడికొండ పట్టణంలోని శ్రీ సత్య సాయి హై స్కూల్ లలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి స్కూళ్లలోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారుపట్టణంలో ఎన్నో వ్యయ ప్రయాసలు కూర్చి ఈ స్కూల్ ను నిర్మించి నడపడం ఈ స్కూల్ యాజమాన్యం పట్టుదలను తెలియజేస్తుందని స్కూల్లో సీబీఎస్సీ కరికులం సిలబస్ బోధించడం హర్షించదగ్గ విషయమని అన్నారకొన్ని వేలమంది విద్యార్థులకు విద్యను బోధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలను వీక్షించారు ఈ కార్యక్రమంలో సీఈఓ అమల కరస్పాండెంట్ రాయపాటి అనిల్ ఏవో ఆయా స్కూల్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్యం పాల్గొన్నారు.

## క్రీడలతో ఏకాగ్రత ఆరోగ్యకరమైన పోటీతత్వం విద్యార్థుల్లో పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9:**

సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల, సెంట్రల్ ఆంధ్ర, ఈనాడు సంస్థలు సంయుక్తంగా వేటపాలెం సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. బాపట్ల, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి పాల్గొన్న క్రికెట్ టీంలకు సీనియర్, జూనియర్ విభాగాలలో పోటీలు జరిగాయి. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో గురువారం జరిగిన ముగింపు సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. విత్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. రెండు దశాబ్దాల క్రితం ఆధునికమైన సాంకేతిక రంగం, కంప్యూటరీకరణ లేకపోవడంతో ఆటపాటలపైనే యువత దృష్టి ఉండేదన్నారు. అప్పటి విద్యార్థులు, యువతకు విద్య, ఆటపాటలు మాత్రమే ఆహ్లాదాన్ని ఇచ్చేవని వివరించారు. నేడు అలాంటి ఆహ్లాదాన్ని విద్యార్థులు కోల్పోతున్నారన్నారు. ఈనాడు సంస్థ సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అన్నదమ్ముల్లా విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. రూ.రెండు కోట్లు వెచ్చించి క్రీడా పోటీలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విజేతలైన క్రీడాకారులను అభినందించారు. ఓటమి పాలైన క్రీడాకారులు మరింత స్ఫూర్తితో గెలుపు వైపు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్ పార్వతి, కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, కార్యదర్శి వనమ రామకృష్ణారావు, ప్రధాన ఆచార్యులు కే జగదీష్ బాబు, ఈనాడు సంస్థ మేనేజర్ వెంకటేశ్వర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అభివృద్ధికి పాత్రికేయులు సానుకూల దృక్పథంతో తోడ్పాటు అందించాలి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9:**

బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను డైరీలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి అన్నారు. పత్రికలలో ప్రజా సమస్యలపై వచ్చిన ప్రతికూల వార్తలకు ప్రభుత్వం స్పందించి తీసుకున్న చర్యలపై వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కు అవసరమైన భూమిని కేటాయించడానికి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లాలో పాత్రికేయుల పిల్లల కోసం పాఠశాలల్లో ఫీజు రాయితీ సౌకర్యాన్ని కల్పించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ పాత్రికేయలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజే యాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. ప్రజా ప్రతినిధులపై దోషణలకు వెళ్లకుండా పేద ప్రజల సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. జిల్లాలో



పాత్రికేయుల సంక్షేమానికి తమ వంతు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ షాలిమా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, నరాల శెట్టి ప్రకాష్ రావు గొల్లపల్లి శీను, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాం ప్రసాద్, బాపట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి సురేష్, పాత్రికేయలు తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం అనాధ వృద్ధాశ్రమం లో, చుండూరు మండలం, వలివేరు చిన్నోడి అన్నదానం

### పుట్టినరోజు సందర్భంగా,తల్లి దండ్రులతో కలిసి అన్నదానం

**వేటపాలెం, జనవరి 09, పెన్ పవర్**

పుట్టినరోజు వేడుకల కు అయ్యే ఖర్చును, అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం చే స్తే బాగుంటుందని, చిన్న వయ సులోనే, వేమూరు నియోజక వర్గపరిధిలోని,చుండూరు మం డలం, వలివేరు గ్రామానికి చెం దిన నిడమానూరి యశ్వంత్ సాయి కుమార్ అనే ఓ చిన్నో డి ఆలోచన, అందరి అభినంద నలు పొందింది. పుట్టినరోజు సందర్భంగా, తన తల్లిదండ్రుల తో కలిసి, వలివేరు నుండి వచ్చి,వేటపాలెం మండలం, దేశాయి పేట పంచాయతీ పరిధిలోని, నీలకంఠాపురం అ నాధ వృద్ధాశ్రమంలో, అన్నదా నం నిర్వహించారు. ఈ సంద ర్భంగా యశ్వంత్ సాయికుమా ర్ తల్లిదండ్రులు శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి లు మాట్లాడుతూ, కొన్ని వేలమందికి విద్యాబోధన చేసి, వారిని అత్యున్నత స్థాయిలో ఉండేలా, కృషిచేసిన బిబిహెచ్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్ట ర్ సత్రం మల్లేశ్వరరావు ఆధ్వ ర్యంలో, నిర్వహిస్తున్న అనాధ వృద్ధాశ్రమంలో, తమ కుమారు ని జన్మదిన సందర్భంగా, అన్న దానం చేసే అవకాశం రావడం, అదృష్టంగా భావిస్తున్నామన్నా రు.కార్యక్రమంలో ఆశ్రమనిర్వా హకులు డాక్టర్ సత్రం మల్లేశ్వర రావు, ఆశ్రమ సిబ్బంది పాల్గొ న్నారు.



## మొక్కలకు కెమికల్స్ వాడొద్దు

అగ్రికల్చర్ విద్యార్థి యం.మహేష్ బాబు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9**

బాపట్ల పట్టణంలోని అగ్రికల్చర్ బీటెక్ విద్యార్థులు ఈవీఎల్పి ట్రైనింగ్ లో భాగంగా వివిధ రకాల కూరగాయ మొక్కలను, ఆకుకూర మొక్కలను పెంపుదల చేస్తున్నారు. మొక్కలు పండించాలంటే కేవలం రైతే కానవసరం లేదు ఇదొక ఫ్యాషన్ గా కూడా చేయవచ్చని విద్యార్థిని లావణ్య అన్నారు. బీటెక్ చివరి సంవత్సరం సందర్భంగా తమకు ఈ ట్రైనింగ్ జరుగుతుందని విద్యార్థులు అన్నారు. రైతు ఎప్పుడైతే ఎటువంటి కెమికల్స్ కలపకుండా వ్యవసాయం చేస్తాడో అప్పుడు ఎక్కువ మొత్తంలో ఆరోగ్యంతో పాటు లాభం కూడా పొందచ్చని విద్యార్థులు పేర్కొన్నారు. అతి తక్కువ ధరలో తమ కళాశాల నందు ఇండోర్ ప్లాంట్స్ లభిస్తాయని విద్యార్థులు వెల్లడించారు. ఇండోర్ ప్లాంట్స్ పెంపుదల చేయాలనుకున్న వారు ఎవరైనా ఉంటే తమను సంప్రదించవచ్చని విద్యార్థులు తెలియజేశారు. తామంతా ఆరోగ్యంగా జీవించాలంటే ప్రస్తుతం ఉన్న కాలంలో ఎటువంటి కెమికల్స్ లేని ఆకు కూరలు, తీసుకోవాలని విద్యార్థులు అన్నారు. ఆకుకూరలతో పాటు వివిధ రకాల పూల మొక్కలు, కూరగాయల మొక్కలు తమ వద్ద లభిస్తాయని విద్యార్థులు పేర్కొన్నారు. రైతులకు పొలంలో మొక్కలు కావాలంటే తమ కళాశాల తరపున అతి తక్కువ ధరకు సరఫరా చేస్తామని విద్యార్థులు తెలియజేశారు.

## సూర్యలంక బీచ్ ని సర్వాంగ సుందరంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9**

బాపట్ల,సూర్యలంక బీచ్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యలంక బీచ్ కి రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని అన్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించడానికి, సముద్ర స్థానాలకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని అన్నారు. బీచ్ ని అభివృద్ధిపరిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.బీచ్ ని పచ్చదనంతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు.బీచ్ లో ఎకరానికి 160 మొక్కలు చొప్పున 7 ఎకరాల్లో 1120 కొబ్బరి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మొక్కలు నాటడానికి రూ 10 లక్షల నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. అంత మాత్రమే కాకుండా మొక్కలను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.గ్లోరియా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల పిల్లలకు ఆధార్ కార్డులు అందజేసిన తహసీల్దార్

**వేటపాలెం, జనవరి 09, పెన్ పవర్**

బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వేటపాలెం మండలంలోని, ఆధార్ కార్డ్స్ లేని, 18 సంవత్సరాల లోపు, 25మంది బడి ఈడు,యానా దుల పిల్లలకి, వేటపాలెం తహసీల్దార్ పార్వతి చేతుల మీదుగా, చల్లారెడ్డిపాలెం పరిధిలోని యానాదులకి, ఆధార్ కార్డులు అందజేశారు. త్వరలో 18 సంవత్సరాలు దాటినా, ఆధార్ లేని పెద్ద వాళ్లకి కూడా, లేట్ బర్త్ సర్టి ఫికెట్ వచ్చేలా కృషి చేస్తానని, తహసిల్దార్ పార్వతి వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు, బాపట్ల జిల్లా యానాది సమాఖ్య ఉపా ధ్యక్షులు గంధళ్ళ నరేష్, కొణి జేటి నగర్ ప్రెసిడెంట్ పొట్లూరి శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శిథిలావస్థకు చేరిన ఇళ్ల ను పరిశీలించిన తహసిల్దార్





**వేటపాలెం, జన వరి 09, పెన్ పవర్**

వేటపాలెం మండల పరిధిలోని, జంగిలి కోటేశ్వర రావు కాలనీ లో నివసిస్తున్న, ఎస్టీ యానాది కులస్తులకు, గతంలో కట్టిన గృహాలు, శిథి లావస్థకు చేరుకున్నందున, వర్షాలు వస్తే ఇంటి లోపల నీళ్లు ఉరుస్తున్నాయని, వాటిని పునః నిర్మాణం చేయాలని, ఇంకా పూర్తి కాని అంగన్వాడి కేంద్రాన్ని పూర్తి చేయాలని, ఒ క్కొక్క ఇంటిలో 2,3 కుటుంబా లు జీవిస్తున్నారని, వారికి విడి విడిగా ఉండేందుకు, ఇంటి స్థ లాలు మంజూరు చేయమని, జిల్లా కలెక్టర్ కి, దళిత బహుజ న రిసోర్స్ సెంటర్ అధ్యక్షులు దార కోటేశ్వరరావు, ఇతరులు అర్జీ దాఖలు చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల ఆదేశాను సారం, జంగిలి కోటేశ్వరరావు కాలనీలో ఉన్న, ఎస్టీ యానాది కులస్తులతో మాట్లాడి, వారి గృహాలని పరిశీలించి, 9 మంది వి.ఆర్.ఓ,వి.ఎస్.లను టీమ్ లు గా ఏర్పాటు చేసి, అన్ని కుటుంబాల వివరాలు నమో దు చేస్తున్నామని, పూర్తి నివేది క కలెక్టరు కి సమర్పిస్తామని, తహసీల్దార్ పార్వతి స్పష్టం చేశారు.



# కామేపల్లి తులసి బాబు అరెస్ట్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 09**

గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన కేసులో ముద్దాయి అయిన కామేపల్లి తులసి బాబు ను విచారణ ముగిసిన అనంతరం ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం అతన్ని గుంటూరు కోర్ట్ నందు హాజరు పరచనున్నారు.

# 31లోగా త్రైమాసిక పన్నును చెల్లించాలి

**అధిక చార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు**

**– ఉప రవాణా కమిషనర్ సుశీల**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జనవరి 09**

రవాణా శాఖ సేవలు అన్ని వాహన్లోకి మార్చినందున త్రైమాసికం పన్నులు సకాలంలో చెల్లించాలాని ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల అన్నారు. గురువారం స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నందు ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని అధిక చార్జీలు వసూలు చేస్తే కాంట్రాక్ట్ బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల హెచ్చరించారు. పండుగ రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక అవకాశం గా భావించి, ప్రయాణికుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అధిక చార్జీలు వసూలు చేసే అవకాశంగా భావిస్తే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వాహన డ్రైవర్లు, క్లీనర్లు ప్రయాణికులతో గౌరవంగా మెలగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే సంబంధిత డ్రైవర్లను ప్రాసిక్యూషన్ చేయబడుతుందని హెచ్చరించారు. వాహనంలో సరైన రికార్డులు ఉంచాలని వాటిని విస్మరిస్తే ఆ వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంవిఐలు కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, ఏఎంవిఐలు. ప్రైవేట్ బస్సు యజమానులు పాల్గొన్నారు.

# గ్రానైట్ అక్రమ రవాణా వాహనాల స్వాధీనం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 09**

కనిగిరి, చిన్న అరికట్ల, దరిశి మరియు చీమకుర్తి ప్రాంతములో జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారులు, జిఎస్టీ అధికారులు సంయుక్తంగా రహ దారి తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సమయంలో గురువారం తెల్లవారు జామున చీమకుర్తి ప్రాంతములో గ్రానైట్ బ్లాక్స్ అక్రమంగా రవాణా చేస్తున్న రెండు వాహనాలు నిర్బంధించి తగు చర్యలు నిమిత్తం చీమకుర్తి లోని ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో ఉంచారు.




# తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనరాజ్ కుటుంబానికి ఆపన్న హస్తం అందించండి

**ఆపరేషన్ చేసి రెండు చేతులు తొలగించవలసి ఉన్నదని చెబుతున్న డాక్టర్లు.**

**ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న ధనరాజ్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 9**

విద్యుత్ స్తంభం పైకి బల్బులు మారుస్తుండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న జీడిమెట్ల ధనరాజ్ కుటుంబానికి ఆపన్న అస్తం అందించి ఆదుకోవాలని దాతలకు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు విజ్ఞప్తి చేస్తున్నారు. గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామంలో గ్రామ సచివాలయం జేపీసీ తరపున అంబవరం గ్రామానికి చెందిన జీడిమెట్ల ధనరాజ్ విద్యుత్ స్తంభం పై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ మేరకు ధనురాజును గిద్దలూరు ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స చేసిన వైద్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు .అయితే ధనరాజ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కర్నూలు ఆసుపత్రి వైద్యులు ధనరాజును హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించాలని సూచించారని శరత్ బాబు తెలిపారు .యశోద ఆసుపత్రి వైద్యులు ధనరాజ్ రెండు చేతులకు తీవ్ర కాలిన గాయాలు అయ్యాయని, అందువలన రెండు చేతులను తొలగించవలసి ఉంటుందని ,అందుకు 15 లక్షల రూపాయల వరకు ఖర్చు కావచ్చని తెలియజేయడంతో ధనరాజ్ తల్లిదండ్రులల కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు .పేద కుటుంబానికి చెందిన ధనరాజ్ చికిత్సల కొరకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసే స్తోమత లేక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు. రెక్కాడితే గాని గాని డొక్కాడని తమది పేద కుటుంబమని ,ఇలాంటి పరిస్థితులలో 15లక్షల రూపాయలు ఎక్కడి నుంచి తేవాలంటూ వారు బోరున విలపిస్తున్నారు. ధనరాజ్ ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ సభ్యుల ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ తమ వంతుగా కొంత సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది. అయితే దయార్థహృదయులైన దాతలు, ఉదారత్వంగా ధనరాజ్ కుటుంబానికి ఆపన్న హస్తం అందించి ఆర్థిక సహాయం అందించాలని లొక్కు శరత్ బాబు విజ్ఞప్తి చేస్తూ, ఆర్థిక సహాయాన్ని7702292279 ఫోన్ నెంబర్ కు ఫోన్ పే చేయవలసిందిగా కోరుతున్నారు.

# పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేసే కూటమి ప్రభుత్వ దుర్మార్గపు చర్యలు మానుకోవాలి

**మార్కాపురం పెన్ పవర్ జనవరి 9**

మార్కాపురం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్ పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల వైద్యం కోసం నిర్మిస్తున్న మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల పరిశీలనకు మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామం పరిధిలోని మెడికల్ కాలేజీ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశంలో ఓటమి ప్రభుత్వం చర్యలు పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేసే చర్యలను వారు ఖండించారు. మెడికల్ కాలేజీ కాలేజీ సంబంధించిన మూడు బ్లాకుల భవనాలు, పురుషుల మహిళల విద్యార్థుల వసతి భవనాలు 90% పూర్తయినయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పనులు ఆపడం జరిగిందని పనులు ఆపకుండా కొనసాగించి ఉంటే 99 శాతం పనులు పూర్తయి అయి ఉండేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేరు చెప్పి మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ఆపి పేదలకు వైద్య సహాయం అందకుండా ప్రైవేటు పరం చేసే దుర్మార్గపు చర్యలు కూటమి ప్రభుత్వం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీని ప్రభుత్వమే వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ డాక్టర్లు, సిబ్బంది బదిలీల ప్రక్రియ నిలిపివేయాలని, మెడికల్ కాలేజీ వైద్య సేవలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. మెడికల్ కాలేజీ డాక్టర్లు, ఇతర సిబ్బంది రావడంతో ఓపీలు పెరగటం జరిగిందని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వ అనాలోచిత చర్యల మూలంగా వైద్యశాలలో రోగులకు వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వెల్లుబిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలు అందించకపోగా ఉన్న సేవలను ప్రజలకు దూరం చేసే చర్యలను పూనుకోవడాన్ని వారు ఖండించారు. మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కి వెంటనే నిధులు కేటాయించి, ప్రైవేటీకరణ



నిర్ణయాన్ని విరమించుకొని, ప్రభుత్వమే నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రభుత్వా నిర్వహణలోనే కాలేజీ నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మెడికల్ కాలేజీకి సంబంధించిన డాక్టర్లు ,సిబ్బందిని బదిలీలు నిలుపుదల చేసి యధావిధిగా మెడికల్ కాలేజీ సిబ్బందితో వైద్య సేవలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని అడ్డుకొని ప్రైవేటీకరణ పేరు చెప్పి పేదలకు వైద్యాన్ని అందకుండా చేసే చర్యలకు సిద్ధపడితే అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు చూస్తూ ఉండబోమని ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, కో– కన్వీనర్ సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పి. రిహానాభాను, వీసీకే పార్టీ డివిజన్ నాయకులు ఎన్ రాజు, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, సిఐటియు నాయకులు పి రూబెన్, జె నాగరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, ఎంపీజే నాయకులు ఎస్.కె మీరావాలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాకు గురై, చికిత్స పొందుతున్న ధనురాజ్ కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం

**ధనరాజ్ కుటుంబ సభ్యులకు సహాయం అందజేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**కొమరోలు పెన్ పవర్ జనవరి 9**

విద్యుత్ స్తంభం పై పనిచేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జీడిమెట్ల ధనురాజ్ కుటుంబానికి కొమరోలు మండలం హసనాపురం గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ధనురాజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామం లో గ్రామ సచివాలయం జేపీసీ తరపున అమ్మవరం గ్రామానికి చెందిన జీడిమెట్ ధనురాజ్ అనే యువకుడు విద్యుత్ స్తంభం పై కరెంటు బల్బులు మారుస్తుండగా విద్యుత్ షాక్ కు గురికావడంతో తీవ్ర



గాయాలయ్యాయి. అతన్ని గిద్దలూరు ప్రభుత్వాసుపత్రి తరలించగా ,అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి వెళ్లాలని సూచించగా బంధువులు ధనరాజును అక్కడికి తరలించారు. అయితే ధనురాజ్ రెండు చేతులను తొలగించవలసి వస్తుందని దాదాపు 15 లక్షల ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలియజేయడంతో ధనరాజ్ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో తల్లడిల్లుతున్నారు. సదరు విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అమ్మ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు సేకరించి అంబవరం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా దృక్పథంతో తమకు సహాయం అందజేసిన వెంకటేశ్వర్లు యాదవ్కు ధనరాజ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ కార్యదర్శి పందన పోయిన భూపాల్, సలహాదారులు రవికుమార్ యాదవ్ ,సభ్యులు రవి, శ్రీకాంత్ , రాము ,పెద్ద శ్రీరాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరామ క్షేత్రం పేరుతో ఆక్రమణ

**పొదిలి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు**



**పొదిలి, పెన్ పవర్ జనవరి 9**

ఆరామ క్షేత్రం పేరుతో ఒక ప్రబుద్ధుడు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న వైనం పొదిలిలో జరిగింది ఈ విషయంపై అయ్యప్ప స్వామి సేవా సమితి నాయకులు, భక్తులు గురువారం నాడు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు పట్టణంలోని శివాలయం సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో గతంలో ఒక వ్యక్తి తన సామాజిక వర్గానికి నాయకుడని చెప్పుకుంటూ, అక్రమంగా గదుల నిర్మాణం జరిపారు ఈ విషయంపై కొందరు న్యాయస్థానంలో ఫిర్యాదు చేయడంతో కోర్టు తీర్పు మేరకు అక్రమంగా నిర్మించిన గదులను కూల్చివేశారు అయితే తిరిగి అదే వ్యక్తి ఆ ప్రాంతంలో ఆరామ క్షేత్రం అనే బోర్డు తగిలించి అక్కడ నిర్మాణపు పనులను చేపట్టడం జరిగింది ఈ విషయంపై అయ్యప్ప సేవా సమితి కి చెందిన నాయకులు భక్తులు రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేశారు సామాజిక వర్గం నాయకుడు పేరుతో సదరు వ్యక్తి అక్రమంగా నిర్మాణాలు చేస్తూ, తన సొంత లాభానికి పాల్పడుతున్నాడంటూ అయ్యప్ప సేవా సమితి నాయకులు రెవెన్యూ అధికారులకు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు వెంటనే రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను నిలుపుదల చేసి, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు అందజేసిన ఫిర్యాదు లో అయ్యప్ప సేవా సమితి భక్తులు నాయకులు, కోరారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వారిలో అయ్యప్ప సేవా సమితి నాయకులు టెక్కలి శేషగిరిరావు, జి చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

# 10 ,11 తేదీలలో చిన్నపిల్లల కొరకు ఉచిత ఆధార అప్డేట్ క్యాంపు నిర్వహణ

**పిల్లల ఒరిజినల్ బర్త్ సర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్ కార్డులతో హాజరు కావాలి –వైద్యాధికారి చైతన్య దీపక్**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 9**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 10 11 తేదీలలో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారుల కొరకు ఉచిత ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా కొమరోలు పీహెచ్సీ వైద్యాధికారి చల్లగాలి చైతన్య దీపక్ తెలిపారు.ఇటీవల ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు ఆధార్ అప్డేట్ చేసేందుకు క్యాంపు నిర్వహించామని, అయితే అప్పట్లో సర్వర్ సరిగా పని చేయకపోవడంతో కొంతమంది నిరాశగా వెను తిరగవలసి వచ్చిందని ఆయన తెలిపారు. వారితోపాటు మండలంలోని ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల సౌకర్యార్థం ఈనెల 10వ తేదీ శుక్రవారం ,11వ తేదీ శనివారం రెండు రోజులపాటు ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొమరోలు లోని కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ కేంద్ర నిర్వాహకులు జయపాల్ ఆధ్వర్యంలో ఉచిత ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ చిన్నారుల ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు తల్లిదండ్రుల ఆధార్ కార్డులతో ఆధార్ అప్డేట్ కేంద్రానికి తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చైతన్య దీపక్ కోరారు.

# నేడు శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వైకుంఠ రాజగోపూర ద్వారా దర్శనము

**పెన్ పవర్ పామూరు జనవరి 09**

పామూరు పట్టణంలో పుట్టనుండి స్వయంభూగా వెలసియున్న శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థానములో నేడు ముక్కోటి సంధర్భంగా వైకుంఠ రాజగోపూర ద్వారా దర్శనము ఏర్పాటు జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీ రాజు గిరి నరసింహ బాబు మాట్లాడుతూ శ్రీ స్వామి వారి దర్శనం ఉ.03.00 గం.ల నుండి ప్రారంభమగును. తదుపరి ఉ.11.00 గం.లకు పామూరు మాడవీధులలో కొలాటముల, మేళతాళాలముల, జనసందోహం నడుమ అంగరంగ వైభవంగా శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి గ్రామోత్సవం జరుగును. ముక్కోటి సందర్భంగా రాత్రి 7.00 లకు దేవస్థానము వద్ద చందు డ్యాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి జానపద నుత్యప్రదర్శన కలదు. కావున భక్తాదులందరు శ్రీ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహకులు కోరారు.



## సంక్రాంతి సంబరాలకు ముస్తాబవుతున్న బలిజాపాలెం

### మండల స్థాయి క్రికెట్, ముగ్గుల పోటీలు

### పండుగ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు



**లింగసముద్రం పెన్ పవర్, జనవరి 9**

పల్లెలన్నీ సంక్రాంతి సంబరాలకు సిద్ధమవు తున్నాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురవడంతో పల్లె సీమల్లో రైతులు, వ్యవసాయ కూలీలు బిజీబిజీగా ఉన్నారు. మరో వైపు సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో పట్టణ,నగర ప్రాంతాలలో స్థిర నివాసం ఉంటున్న ప్రజలు గ్రామాలకు ముందుగానే రావడం జరుగుతోంది. తమ తమ గ్రామాలకు సంక్రాంతి కళను తెచ్చేందుకు ఎవరికి వారు స్థానిక పరిస్థితుల నేపథ్యంలో సంక్రాంతి సంబరాలకు తమ గ్రామాలను సిద్ధం.చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా కందుకూరు నియోజక వర్గం లోని మండల కేంద్రము అయిన లింగసముద్రం గ్రామ పంచాయితీ లోని మజరా బలిజపాలెం గ్రామం సంక్రాంతి సంబరాలకు సిద్ధం అవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం బలిజపాలెం గ్రామంలో శ్రీమతి అండ్ శ్రీ మైల. చెన్నయ్య, కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు మైల.కేశవరావు(న్యాయవాది),మైల.చెన్న కేశవ ప్రసాద్ (వ్యాపార వేత్త) ల ఆద్వర్యంలో లింగ సముద్రం మండల స్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి గా 10,116 రూపాయలు, రెండో బహుమతిగా 7,116 రూపాయలు, మూడో బహుమతిగా 5,116 రూపాయలను ప్రైజ్ మనీ గా అందిస్తున్నారు. పోటీలలో ప్రవేశం కోసం 200 రూపాయలను ఎంట్రీ ఫీజుగా నిర్ణయించారు. అంతే కాకుండా బలిజపాలెం గ్రామానికి చెందిన శ్రీమతి అండ్ శ్రీ అడపా వెంకయ్య - పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలలో విజేతలయిన వారికి ప్రథమ బహుమతిగా 10,116 రూపాయలు, రెండో బహుమతిగా 7,116 రూపాయలు, మూడో బహుమతిగా 5,116 లను అందజేస్తున్నారు. ఈ పోటీలను బలిజపాలెం బస్టాండు సమీపంలో ఈ నెల 12, 13వ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు స్పెషల్ హ్యాంపర్ బహుమతు లను శ్రీ బాలాజీ మహేంద్ర ట్రాక్టర్స్, ఒంగోలు వారిచే అందించ బడును. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు భోజన సదుపాయాన్ని కూడా బహుమతి ప్రధాతలు ఏర్పాటు చేశారు. బలిజపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరి. శ్రీనివాసులు ఆద్వర్యంలో గ్రామ పెద్దలు, యువతీయువకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. క్రికెట్ పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించేందుకు వీలుగా రెండు రోజుల నుంచి క్రీడా మైదానం పనులను గ్రామ యువకులు పర్యవేక్షిస్తున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ నెల 13వ తేదీన భోగి రోజున కల్చరల్ ప్రోగ్రాం, 14వ తేదీన సంక్రాంతి సందర్భంగా చిన్నారులచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం,15వ తేదీన కనుమ సందర్భంగా పాట కచ్చేరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మకర సంక్రాంతి సంబరాల్లో భాగంగా బలిజపాలెం గ్రామంలో నిర్వహించే క్రికెట్ పోటీలు, ముగ్గుల(రంగ వల్లులు) పోటీలలో పాల్గొనదలచిన ఉత్సాహవంతులు, క్రీడాకారులు,మహిళలు పూర్తి వివరాల కోసం బింకం. చెంచు రత్నం, సెల్ నెంబర్ 7075601464 నందు సంప్రదించాలని గ్రామస్తులు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలమును పరిశీలించిన సబ్ కలెక్టర్





**పెద్ద దోర్నాల పెన్ పవర్, జనవరి 9**

మండల కేంద్రం దోర్నాలలో ఏర్పాటు చేసేటువంటి డిగ్రీ కళాశాల భవనాల స్థల పరిశీలన కోసం గురువారం నాడు మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణమునందు స్థల పరిశీలన చేసి స్థలం యొక్క వివరాలు పరిస్థితులను స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అన్ని వివరాలతో జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలోజిల్లా మార్కెటింగ్ ఎడి ఉపేంద్ర కుమార్ మండల తహసిల్దార్ కే శాంతి సర్వేయర్ సురేష్ కుమార్ రెవిన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు









**కందుకూరు పెన్ పవర్, జనవరి 9**

పట్టణంలోని గుర్రం వారి పాలెం లోని శ్రీ సంస్కృతి పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్ని అంటేల ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తూ సంప్రదాయ దుస్తుల్లో చక్కగా అలంకరించుకుని పాఠశాల కార్యక్రమంలో పాల్గొని సాంప్రదాయ బద్ధంగా పొంగలి వండి నైవేద్యం సమర్పించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అచ్చ తెలుగు పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా గుడిసెలు నిర్మించి బొమ్మలకొలువులతో , చిత్రవర్ణ శోభిత రంగవల్లులు, హరిదాసుల ఆలాపనలు, డూ..డూ బసవన్నలు, సన్నాయి రాగాలు, కోడిపందాలు, కోలాటం భోగిమంటలు, గొబ్బెమ్మలు, గాలిపటాల గగన విహారాలు తెలుగు పిండివంటకాల షడ్రుచులతో పల్లె పడుచు దనాలతో, చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయటం వంటి కార్యక్రమాలతో,విద్యార్థులు అలరించి కనువిందు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు వారి పండుగల్లో అతి ప్రధానమైనది సంక్రాంతి పండుగని రైతన్నలు సుఖసంతోషాలతో తమ పంటను ఇంటికి తెచ్చుకుని వేడుకగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం



కాబట్టి మకర సంక్రాంతి అని పిలుస్తారని, మన సంస్కృతి సంప్రదాయాలను మరువకుండా గౌరవించే విధంగా విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి శివ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులు కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మనసు పెట్టి చదివితే ఉజ్వల భవిష్యత్తు

### శ్రీ గాయత్రి విద్యార్థులకు విద్యావేత్తల సూచనలు






**కందుకూరు పెన్ పవర్, జనవరి 9**

కందుకూరు శ్రీ గాయత్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కెరియర్ గైడ్ లైన్స్ కార్యక్రమం లో భవిషత్ కోసం ఇంటర్ దశ నుంచి విద్యార్థులకు ప్రణాళిక ఉండాలి నైపుణ్యం మెరుగుపరచుకోవాలి అని విద్యావేత్తలు విద్యార్థులకు సూచించారు. అలాంటి వారే కొలువులకు ఎంపిక అవుతున్నారు అని అన్నారు.తక్కువ వయసులో ఎక్కువ వేతనాలు అందుకుంటున్నారు. కె. ఎల్. ఢీమ్డ యూనివర్శిటి లో ఉపకార వేతనాలు అందిస్తున్నాము అని తెలిపారు. కె. ఎల్ డిమ్డ యూనివర్శిటి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆధారంగా విద్యార్థులకు 100 కోట్లు మేరకు మెరిట్ స్కాలర్ షీప్ రూపం లో రాయితిలు కల్పిస్తున్నాము అని యూనివర్శిటి అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె శ్రీనివాసరావు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రపంచం లోనే అనేక ప్రముఖ విద్యా సంస్థల తో ఒప్పందం చేసుకొని అభివృద్ధి కి బాటలు ఎస్తున్నామని ఈరోజు గాయత్రీ చైర్మన్ రామకృష్ణారావు అబ్బాయి భారతద్వాజ మా యూనివర్శిటి బిడ్ అని కొనియాడారు. మా దగ్గర చదవమని చెప్పము కానీ డిస్ప్లేయిన్ చాలా ముఖ్యమని అన్నారు. మా దగ్గర 70శాతం వచ్చిన విద్యార్థి ఇప్పుడు రూ. 58,00,000 లక్షలు ప్యాకేజి తీసుకుంటుందని మీరూ మీ తల్లిదంత్రులు కష్టాన్ని గుర్తించి కి ఉపయోగపడాలని ప్రభుత్వం 10 లక్షలు లోన్ ఇస్తుంది బాగా చదివి పేరు ప్రఖ్యాతలు పొందాలని శ్రీనివాసరావు అన్నారు. శ్రీనివాసరావు గాయత్రీ చైర్మన్ రామకృష్ణ రావు మేనేజింగ్ డైరెక్టర్ భారద్వాజ కు సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ప్రపోసర్ జె. వి షణ్ముఖకుమార్. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేఎల్ డిమ్డ యూనివర్సిటీ జోనల్ హెడ్ బి శివరామ కృష్ణ, శ్రీ గాయత్రీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రామకృష్ణరావు, మేనజింగ్ డైరెక్టర్ భారద్వాజ. అకాడమీక్ డీన్ పాతురి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ఉషచంద్రిక, అకాడమిక్ డీన్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గీత శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ ఒంగోలు రేవంత్, కేఎల్ డీమ్డ యూనివర్సిటీ ప్రకాశం, నెల్లూరు జిల్లా మేనేజర్లు పి. ఆంజనేయ వర ప్రసాద్రావు, ఆర్ శేఖర్ బాబు, మస్తాన్ వలి, షేక్ నాయబ్, కేఎల్ డిమ్డ యూనివార్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతను అడ్డుకోవడం సరైనది కాదు!

### బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 9:**

సాక్షాత్తు కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానము నందు జరిగిన దుర్ఘటన అత్యంత బాధాకరమని టీటీడీ బోర్డు మాజీ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్త పరిచారు. నిఘా వర్గాల సమాచారం ఉన్నప్పటికీ అలక్ష్యంగా వ్యవహరించిన కూటమి ప్రభుత్వం, టీటీడీ బోర్డు చైర్మన్ ల తప్పిదమే ఇది అని నొక్కి ఒక్కనించారు. అధికారులు మీద సాకు చూపించి తప్పించుకోవాలని చూస్తున్నారు.ఇది ముమ్మాటికి మానవ తప్పిదమే. క్షతగాత్రులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిపక్ష నేత వైయస్ జగన్ కు అడ్డంకులు కల్పించడం సరైనది కాదు అని, మృతులకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని, ఆసుపత్రిలో ఉన్న వారికి మెరుగైన వైద్య సహాయంతో పాటు ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# నాగార్జున పబ్లిక్ స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు









**కందుకూరు పెన్ పవర్, జనవరి 9**

పట్టణం లోని నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగవల్లులను తీర్చిదిద్దారు. విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల డైరెక్టర్ షాలిని రెడ్డి అందరూ కలిసి భోగిమంటలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. సంప్రదాయ సంక్రాంతి వేషాలు హరిదాసులు, గోపికలు వేషధారణతో అలరించారు. చిన్నారులకు భోగి పళ్ళను వేసి ఆశీర్వాదాలను అందించిన కరస్పాండెంట్ షాలిని చిన్నారులకు దీవెనలను అందించారు .ఈ సందర్భంగా డైరెక్టర్ షాలిని మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో పెద్ద పండుగ అయిన సంక్రాంతిని అందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఈ నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో భోగి వెలుగులు,సంక్రాంతి సంతోషాలు,కనుమ పండుగల భోగభాగ్యాలు కలగాలని కోరుకున్నారు.విద్యార్థులు చదువుల్లో విశేషంగా రాణించాలని తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన స్కూలుకు కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మర్రెడ్డి, బాల బ్రహ్మం, శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.

# లోకేష్... ఇమేజ్... భారీగానే పెరిగిందే



**విజయవాడ, జనవరి 9, పెన్ పవర్:** మొన్నటి వరకు నారా లోకేష్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. కనీసం ఆయనను నేతగా అంగీకరించని పరిస్థితి. కానీ నేడు ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ అందరి నోట నానుతున్నారు. ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా తెలంగాణ బిజెపి తమ పోస్టర్లలో ముఖ్య నాయకుల ఫోటోలను ముద్రించింది. అందులో లోకేష్ కు స్థానం దక్కింది. అగ్ర నేతలతో పాటు లోకేష్ ఫోటోలు కూడా వేయడం ఆకర్షించింది. బిజెపి అగ్ర నేతలుగా ఉన్న ప్రధాని మోదీ, అమిత్ షా, ఎన్డీఏ నేతలుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటుగా లోకేష్ ఫోటోలు కూడా ప్రచురించారు. ప్రధాని పర్యటన సందర్భంగా తాజాగా విశాఖలోసైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో సైతం.. అగ్రనేతల సరసన లోకేష్ ఫోటో కనిపించడం చర్చకు దారితీసింది. ప్రధాన మోడీకి స్వాగతం పలుకుతూ ముద్రించిన ఫ్లెక్సీలలో ప్రధాని మోదీకి ఒకపక్క పవన్ ఉండగా.. మరోపక్క చంద్రబాబుతో పాటు లోకేష్ ఉన్నారు. ఇన్ని రోజులు కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్, పురందేశ్వరి మాత్రమే ఉండేవారు. అటువంటిది ఇప్పుడు వారందరి సరసన లోకేష్ స్థానం దక్కుతుండడం విశేషం.ఈ ఎన్నికలకు ముందు లోకేష్ పరిస్థితి ఏంటి అన్నది ఒక్కసారి చర్చిస్తే.. కనీసం ఆయన నాయకుడు అన్న విషయాన్ని మరిచిపోయి రెచ్చిపోయేది వైసిపి ఆయన ఒక ఫెయిల్యూర్ నాయకుడిగా సంబోధించేది. గత ఐదేళ్లలో టిడిపి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది. చంద్రబాబు అరెస్టు తో పాటు కొన్ని ఇతర సందర్భాల్లో కూడా లోకేష్ నాయకత్వం స్పష్టంగా బయటకు వచ్చింది. ఆ సమయంలో కేంద్ర పెద్దల సాయాన్ని కోరుతూ ఏకంగా ఢిల్లీ వెళ్లారు లోకేష్. అంతకుముందు ఏపీలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. నాటి వైసిపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేయలేదు. సంయమనంతో ముందుకు సాగారు. పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు.ఏపీలో కూటమిపై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో పవన్తో పాటు లోకేష్పాత్ర పై ప్రత్యర్థులు రకరకాల ప్రచారం చేస్తున్నారు. లోకేష్ విషయంలో జనసేన నుంచి అభ్యంతరాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అటువంటి పరిస్థితి ఏమీ కనిపించడం లేదు. లోకేష్ పవన్ విషయంలో ప్రత్యేక గౌరవంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఎదురుపడిన పవన్ కళ్యాణ్ సాదరంగా స్వాగతం పలికారు. ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు. అయితే లోకేష్ విషయంలో జనసేన అభిప్రాయం అంటూ ప్రత్యర్థులు దిగిన విమర్శలు, ప్రచారం ఉత్తనేనని తేలిపోయింది.అయితే మొన్నటికి మొన్న తెలంగాణ బిజెపి సైతం లోకేష్ కు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం విశేషం. అసలు తెలుగుదేశం పార్టీతో తెలంగాణలో బిజెపికి అస్సలు సంబంధాలు లేవు. అయినా సరే అక్కడ ఫ్లెక్సీలలో లోకేష్ కు చోటు దక్కిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు, పవన్ అంటే ఎన్ డి ఏ పక్ష నేతలు. కానీ వారి సరసన లోకేష్ ను గుర్తించారంటే ఆయన ఎంత గానో ప్రభావం చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు, ప్రధాని మోదవిశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో సైతం లోకేష్ కనిపిస్తున్నారు. చివరకు ప్రధాన పత్రికలతో పాటు మీడియాకి ఇచ్చిన యాడ్స్ లో సైతం ఆ ముగ్గురు నేతల సరసన లోకేష్ ఫోటో కనిపిస్తుండడంతో టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# తగ్గేదెలా... 100 కోట్లపైనే బెట్టింగ్స్



**ఏలూరు, జనవరి 9, పెన్ పవర్:** సంక్రాంతి పండుగకు మరో వారం ఉండగానే ఏపీలో పందెం కోళ్ల హంగామా నడుస్తోంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండానే పందెం రాయుళ్లు కాలుదువ్వుతున్నారు. పెద్దగా హంగామా చేయకుండా రాత్రి వేళల్లో రహస్యంగా పందేలు నిర్వహిస్తున్నారు.చీకటి పడగానే 7 గంటలకు పందెం మొదలుపెట్టి లైట్ల వెలుతురులోనూ తెల్లారేలోపు కంప్లీట్ చేస్తున్నారు. ఉండి, భీమవరం ప్రాంతాల్లో ఒక్కో వారం ఒక్కో ప్రాంతంలో పందేలు వేస్తున్నారు. బరిలోకి దిగేవారికి సీక్రెట్ గా సమాచారం ఇచ్చి ఐడీ కార్డులను పంచుతున్నారు. అంతేకాదు ఇక వీరి పందేలను ఫొటో, వీడియో తీయకుండా ముందు జాగ్రత్తలు తీసకుంటున్నారు.ఇక ఒక్కో పందెం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున నడుస్తున్నాయట. కొన్నిసార్లు రూ.50 లక్షలకు వరకూ బెట్టింగులు పెడుతున్నారు. పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలోని తదితర మండలాల్లో కోళ్లను కొనుగోలు చేసి రంగంలోకి దిగుతున్నారట. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కోళ్లు గోదావరి జిల్లాకు తరలివెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇప్పటికే దాదాపు రూ.100 కోట్లు చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. పందేలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్ సీరియస్ వార్నింగ్ ఇస్తున్నప్పటికీ బెట్టింగ్ రాయుళ్లు గుట్టు చప్పుడు కాకుండా కాసులు దండుకోవడం సంచలనం రేపుతోంది.

### ఎక్కెడక్కడ జరుగుతాయంటే

సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు కోడిపందాలు జోరున సాగుతుంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని కోస్తా తీర ప్రాంతంలో కోడిపందాలు చాలా ప్రసిద్ధి చెందినవి. కోడిపందాలు అనేవి ఇక్కడ సాంప్రదాయంలో ఒక భాగం. ఏపీలో సంక్రాంతి కోడిపందాలు ఏ ఏ ఊళ్ళల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహించే పట్టణాల్లో భీమవరం ఒకటి భీమవరం చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశ విదేశాల నుంచి ఔత్సాహికులు వస్తారు. ఇక్కడ కోడిపందాల సమయంలో వందల కోట్లు చేతులు మారుతుందని స్థానికులు చెబుతుంటారు.తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురంలో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలు చూసేందుకు పెద్ద ఎత్తున ఔత్సాహికులు తరలి వస్తుంటారుపశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ఏలూరు ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తారు.గోదావరి జిల్లాలో ఉన్నటువంటి దాదాపు అన్ని మండల కేంద్రాల్లో కూడా కోడిపందాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. నిజానికి వీటి పైన ప్రభుత్వం నిషేధం పెట్టినప్పటికీ కూడా అనధికారికంగా ఈ పొందాలను ఎక్కువగా నిర్వహిస్తుంటారు. అయితే అనధికారికంగా నిర్వహించే కోడిపందాల బరుల్లోకి వెళ్ళినట్లయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కనుక చట్టాన్ని అతిక్రమించకుండా ఉంటే మంచిది.మరోవైపు ఈ కోడి పందాల్లో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతుంది. కోడి పందాల పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కోడిపందాలపై నిషేధం విధించిన కారణంగా, కోడిపందాలలో పాల్గొన్న వారి పైన పోలీసులు కఠినంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.మరోవైపు కోడిపందాలతో పాటు సాంప్రదాయ క్రీడలు కూడా ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించడం ప్రతి గ్రామంలోనూ చూస్తాము. ముఖ్యంగా మహిళలు ఈ ముగ్గుల పోటీలో పెద్ద ఎత్తున పాల్గొంటారు.

# సామినేని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు...

**విజయవాడ, జనవరి 9, పెన్ పవర్:** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసిపిలో కొత్త తలనొప్పి మొదలైందట. ఎన్నికల ఫలితాల తరువాత ఆ పార్టీని నడిపించే నాయకుడు లేక నియోజకవర్గం నేతలు తలలు పట్టుకుంటున్నారట. ఏరి కోరి మరీ వైసీపీ బాధ్యతలు అప్పగించిన ఉదయభాను పార్టీని వీడడంతో.. చివరికి నియోజకవర్గంలో నడిపించే నాయకుడు లేక.. కొత్త నాయకుడు రాకపోతాడా? అంటూ ఎదురు చూపులు చూస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఒక్కసారి రెపరెపలాడించి.. ఆ పార్టీ కి నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌లకి వీర విధేయుడైన సామినేని ఉదయభాను . కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ పక్షాన చేరిన తర్వాత గత మూడు పర్యాయాలుగా నియోజకవర్గ నాయకుడిగా ఆయనే వైసీపీని నడిపిస్తూ వచ్చారు . 2014 , 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకున్న సామినేని ఉదయభాను 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ తరపున గెలిచారు.వైసీపీ జెండాను జగ్గయ్యపేట నియోజక వర్గంలో పార్టీ ఎగరేశామన్న ఆనందం ఉదయభానుకి ఒక్కసారే దక్కింది. 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి సామినేని ఉదయభాను పోటీచేసినా టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీరామ్ తాతయ్యను ఓడించగలిగారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సామినేని ఉదయభానుకి పరాజయం తప్పలేదు. అంతవరకు బాగానే ఉన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవ్వగానే ఉదయభాను వైసీపీకి రాజీనామా చేసి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఇప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గానికి వైసీపీ నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.నియోజకవర్గంలో సామినేని ఉదయభాను పార్టీని వీడటంతతో ఇప్పుడు ఆ పార్టీని నడిపించే నాయకుడు నియోజకవర్గంలో లేరని ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి ఇవ్వలేదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం తిరిగి సీటు కేటాయించే విషయంలో సైతం మీన మేషాలు లెక్కించారని అలకబూనిన సామినేని ఉదయభాను ఎన్నికల ఫలితాలు తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పేసారు. దాంతో నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, వస్తున్న మార్పులతో నియోజకవర్గానికి కొత్త నాయకుడు రాకపోతారా? అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.నియోజకవర్గంలో బలమైన నేతలుగా టీడీపీ నుంచి ఉన్న ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జనసేన పార్టీలో జాయిన్ అయిన సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవాలంటే జగ్గయ్యపేట లాంటి నియోజకవర్గం లో అన్ని రకాలుగా బలమైన నాయకుడు అవసరమని వైసీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఉదయభాను జగ్గయ్యపేటలో కాంగ్రెస్ తరపున రెండు సార్లు, వైసీపీ నుంచి విజయం సాధించారు. శ్రీరాం తాతయ్య టీడీపీ అభ్యర్థిగా మూడో సారి గెలిచారు. అలాంటి లీడర్లు ఇద్దరు ఇప్పుడు మిత్రపక్షాల్లో ఉండటంతో వైసీపీకి సమర్థుడైన నేతను వెతకడం కత్తి మీద సామే అంటున్నారు.సామినేని ఉదయభాను పార్టీ మారినా క్యాడర్ మాత్రం వైసీపీని వదలలేదని లీడర్ గురించి క్యాడర్ వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని అ పార్టీ శ్రేణులు అంటున్నాయి. అదేమంటే గత ఎన్నికల్లో కూటమి వేవ్‌లో సైతం వైసీపీ 52 వేల ఓట్లు దక్కించుకుని 16 వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయిందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి . అంత వరకు బానే ఉన్నా సామినేని ఉదయభాను పార్టీని వీడగానే ఆయన ప్రధాన అనుచరుడు కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ అయిన తన్నీరు నాగేశ్వరావు కు తాత్కాలికంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. శ్రీరామ్ తాతయ్య, సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవడానికి ఆయన సరిపోరన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందిఅదలా ఉంటే మార్పులు చేర్పులతో జగ్గయ్యపేట నియోజకవర్గం రాజకీయం ఆసక్తిగా మారింది. శ్రీరాం తాతయ్య, సామినేని ఉదయభాను ఒకప్పుడు కాంగ్రెస్‌లో మిత్రులుగానే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా పని చేశారు. శ్రీరాం తాతయ్య రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో టీడీపీలో చేరారు. సామినేని ఉదయభాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి అనంతరం వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి అభ్యర్థిగా బరిలోకి తిరిగి రెండుసార్లు ఓటమి చెంది ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఇప్పుడు ఇద్దరూ కూటమి పార్టీల్లోనే ఉండటంతో రాజకీయ మిత్రులయ్యారు. వారిద్దరినీ ఎదుర్కొనేంత బలమైన నాయకుడిని జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎవరున్నారా అని వైసీపీ వెతుక్కునే పనిలో పడింది. ప్రస్తుతం జగ్గయ్యపేట వైసీపీలో కన్ఫ్యూజన్ నెలకొన్న పరిస్థితుల్లో కొత్త నాయకుడికి పగ్గాలు అప్పగించాలని, అన్ని విధాలా సమర్ధుడైన నాయకుడ్ని తెర మీదకు తీసుకు రావాలని వైసీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. చూడాలి మరి అత్యంత కీలకమైన జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైసీపీకి అంత బలం ఉన్న నాయకుడు ఎవరు దొరుకుతారో?

# సిక్కోలులో ఘరానా మోసం

**శ్రీకాకుళం, జనవరి 9, పెన్ పవర్:** ఏపీలో ఘరానా మోసం జరిగింది. నెల్లూరు జిల్లాలోని 'ఆర్‌ఆర్ ట్రేడర్స్ ఙ ఆర్డర్స్ సప్లయర్స్' డిస్కౌంట్ పేరిట జనాలనుంచి కోటి రూపాయలు దోచేశారు. గృహ అవసర వస్తువులు అది తక్కువ ధరలకు ఇస్తామంటూ తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న దుండగులు అడ్వాన్సులు కట్టించుకుని రాత్రికి రాత్రే పరారయ్యారు. గత నెల రోజులుగా కోట బజారులో అద్దెకు రూములు తీసుకొని ఫర్నిచర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, దబారులు, బిందెలు మొదలుగు వస్తువులపై భారీ డిస్కౌంట్ ఇస్తామని నమ్మించి కోటి రూపాయలకుపైగా నగదుతో పరారయ్యారు. ఈ మేరకు 'ఖీఖీ ట్రేడర్స్' డిసెంబర్, జనవరి నెలల్లో కొద్దికొద్దిగా కట్టించుకుని తీరా మొత్తం కట్టగానే పారిపోయారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న నగదు సైతం తీసుకుని మోసం చేశారని కన్నీరుమున్నీరవుతున్నారు. కోట మండల కేంద్రంలో గత నెలరోజుల ముందు ఆర్‌ఆర్ ట్రేడర్స్ ఙ ఆర్డర్స్ సప్లయర్స్ పేరుతో రెండు దుకాణాలను అద్దెకు తీసుకుంది. పదిమంది ఎంప్లాయిస్ తో గృహ అవసరాలకు అవసరమయ్యే వస్తువులన్నిటిని డిస్ ప్లేలో పెట్టి మార్కెట్ రేటుకంటే సగం రేటుకే వస్తుందంటూ జనాలను నమ్మించింది. మొదట కట్టిన వారికి 10 నుంచి 20 రోజుల్లో వస్తువులు ఇచ్చి నమ్మించారు. తక్కువ సమయంలోనే వస్తువులు ఇవ్వడంతో ఆ నోట ఈ నోట భారీ స్థాయిలో పబ్లిసిటీ పెరిగింది. అధిక జనాలు లక్షల రూపాయలు కట్టడంతో ఒక్కసారిగా సుమారు కోటి రూపాయల పైన నగదుతో రాత్రికి రాత్రే ఖాళీ చేసి వెళ్లిపోయారు. షాపుల్లో పనిచేయడానికి స్థానికంగా పెట్టుకున్న ఎంప్లాయిస్ వారికి ఫోన్లు చేసి వారి ఇళ్ల దగ్గరకు వెళితే వారు కనిపించకపోవడంతో విషయాన్ని బాధితులకు చేరవేశారు. విషయం తెలుసుకున్న బాధితులు భారీ స్థాయిలో దుకాణాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# కోళ్లకే కాదు గుడ్లకు డిమాండే



**ఒంగోలు జనవరి 9, పెన్ పవర్:** సంక్రాంతి సమీపిస్తోంది. కోడిపందాలకు శిబిరాలు సిద్ధమవుతున్నాయి. పందెం కోళ్ళు ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాయి. దీంతో కోస్తాంధ్రలో సందడి నెలకొంటోంది. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా ఇదే సందడి నెలకొంది. పందెం కోళ్ళకే కాదు.. అవి పెట్టే గుడ్లకు కూడా భలే డిమాండ్. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 700 రూపాయల వరకు పలుకుతోంది ఒక్క గుడ్డు ధర. పందెంకోడి ఏంటి? గుడ్లు పెట్టడం ఏంటి? అని అనుకుంటున్నారు కదా? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదివావాల్సిందే. ప్రకాశం జిల్లా తీర ప్రాంతంలోని కొత్తపట్నం, సింగరాయకొండలో గుడ్లను జాతి పెట్టలతో పొదిగించి.. పుంజులను ప్రత్యేకంగా సంరక్షిస్తుంటారు. వాటినే పందెం కోళ్ళుగా బరిలో దింపుతారు. కోస్తాంధ్రతో పాటు ఉభయగోదావరిజిల్లాల్లో కోళ్ల పందాలు జరుగుతాయి. కానీ అక్కడి పుంజులను మాత్రం అందించేది ప్రకాశం జిల్లాపందెం కోళ్లలో రకరకాల కోళ్లు ఉంటాయి. వీటిలో ప్రధానంగా తూర్పుకోడి, పెర్విన్ కోడి, భీమవరం కోడి, ఎర్ర మైల, అబ్రాస్ మైల, కాకి నెమలి, తెల్ల నెమలి, నల్లపడ కోడి, కాకి డేగ, ఎర్ర కక్కెర, తెల్ల కోడి, కాకి నెమలి, పెట్టమారు వంటి పుంజులు సంక్రాంతి బరిలో దిగుతాయి. అయితే ఈ పుంజులకు సంబంధించి పుట్టుక వెరైటీగా ఉంటుంది. నల్ల పెట్ట, డేగ పెట్ట, తెల్ల పెట్ట, బూడిద రంగు పెట్ట, అబ్రాసు పెట్ట, కక్కెర పెట్టలు పందెం కోడిపుంజులతో కలవడం ద్వారా.. గుడ్లు పెడతాయి. కానీ ఇది పొదగవు. ఈ గుడ్లను ప్రత్యేక నాటు కోళ్లతో పొదిగిస్తారు. అందుకే ఈ గుడ్డుకు అంత ధర. ఒక్కో గుడ్డు 400 నుంచి 700 వరకు విక్రయిస్తారు. డిమాండ్ బట్టి వీటి ధర పెరిగిపోతుంటుంది. అయితే ఈ గుడ్లు తినే కంటే.. పందెం కోళ్ళుగా తీర్చిదిద్దేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. భరత్ పెరగడానికి అదే కారణం.నాటు కోళ్లతో పొదిగించే క్రమంలో.. గుడ్డు పెట్టిన తర్వాత మూడు వారాలకు పిల్ల అవుతుంది. అప్పటినుంచి రెండేళ్ల పాటు వాటికి ప్రత్యేక ఆహారం పెడతారు. సుమారు ఏడాదిన్నర పాటు రాగులు, సజ్జలు పెడుతుంటారు. తరువాత ఆరు నెలలు కాలం బాదం, ఖర్జూరం, అంజూర్, యాలుక, రసగుల్లా, రంగుల ద్రాక్ష, క్రిస్మస్, నాటు కోడి గుడ్డు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని పెడతారు. కొన్నింటికి పోతు మాంసం కూడా పెడుతుంటారు. దీనిని తినడం ద్వారా పుంజు బలంగా ఉండడమే కాక బరిలో అవతలి పుంజును సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అయితే కొత్తపట్నం, సింగరాయకొండ మండలాల్లో ఇదో కుటీర పరిశ్రమగా మారింది. కొంతమంది కోడిగుడ్లను అమ్ముకుంటూ ఉపాధి పొందుతుండగా.. మరికొందరు పందెం పుంజులను విక్రయించి జీవనం సాగిస్తున్నారు.

# అవినాష్ బండారం బయిట పడినట్టేనా

**కడప, జనవరి 9, పెన్ పవర్:** ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు భయపడుతున్నాడు? పోలీసుల విచారణలో పీఏ రాఘవరెడ్డి గుట్టు విప్పేడా? బండారం మొత్తం బయట పెట్టేసి నట్టేనా? ఈ కేసులో అవినాష్‌కు చిక్కులు తప్పవా? అవుననే అంటున్నారు ఆ పార్టీ నేతలు.అధికారంలో ఉన్నప్పుడు ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు వైసీపీ నేతలు. నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వ్యక్తులు ఇలా అందర్నీ వినియోగించుకుంది వైసీపీ. దాని ఫలితమే ఇప్పుడు అనుభవిస్తున్నారు. సోషల్ మీడియా కేసులో రేపు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.రీసెంట్‌గా మంగళవారం మధ్యాహ్నం పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. ఒకానొక దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.న్యాయస్థానం రాఘవరెడ్డికి ముందస్తు బెయిల్ తోసిపుచ్చింది. వెంటనే రంగంలోకి దిగేశారు పోలీసులు. సాయంత్రం అయినా రాఘవరెడ్డి పోలీసులు విడుదల చేయక పోవడంతో అరెస్ట్ చేశారని వార్తలు జోరందుకున్నాయి. చివరకు రాత్రి 9 గంటల సమయంలో పోలీసులు అతడ్ని విడిచిపెట్టారు. మరోసారి విచారణకు రావాలని పోలీసులు చెప్పినట్టు తెలుస్తోంది. పోలీసుల విచారణలో రాఘవరెడ్డి ఏం చెప్పాడు? విషయాలు చెప్పకుంటే ఎందుకు రాత్రి 9 గంటల తర్వాత విడుదల చేశారు? ఇదే భయం ఎంపీ అవినాష్‌రెడ్డిలో మొదలైంది. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో నిజం చెబితే తాను ఎక్కడ ఇరుక్కుంటోనని బెంబేలెత్తుతున్నాడని కడప వైసీపీ నేతల మాట.రాఘవరెడ్డి అరెస్ట్ తర్వాత అవినాష్‌రెడ్డితో మాట్లాడేందుకు జిల్లాకు చెందిన పార్టీ నేతలు కొందరు వెళ్లారట. పెద్దగా ఎవరితో మాట్లాడటానికి ఇష్టపడలేదని, ఏదో పోగొట్టుకున్నట్లు ఉన్నారని అంటున్నారు. ఈ లెక్కన అవినాష్ కు టెన్షన్ మొదలైందని అంటున్నారు.రాఘవరెడ్డి పోలీసుస్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేరుగా అవినాష్ రెడ్డికి దగ్గరకు వెళ్లాడట. స్టేషన్‌లో జరిగిదంతా పూసగుచ్చి మరీ చెప్పాడని అంటున్నారు. పోలీసులు ప్రశ్నించిన అన్ని విషయాలు చెప్పాడా? అసలు మేటర్ దాచాడా?అన్నదే ఆసక్తికరంగా మారింది.ఈ కేసు ఇంకాస్త లోతుల్లోకి వెళ్దాం. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వర్రా రవీందర్‌రెడ్డిని నవంబర్ 11న పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన కడప జైలులో ఉంటున్నాడు.భార్గవరెడ్డి సూచనల మేరకు టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్టు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. రాఘవరెడ్డి నుంచి తనకు కంటెంట్ వచ్చేదని చెప్పాడు. వెంటనే అతడ్ని నిందితుడి గా పేర్కొన్న విషయం తెల్సిందే. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు రాఘవరెడ్డి. కడప న్యాయస్థానం చివరకు హైకోర్టుని ఆశ్రయించినా ఆయనకు ఊరట దక్కలేదు.

# ఫామ్‌లో ఉన్నా పక్కన పెట్టారు.. విజయ్ హజారే ట్రోఫీలో చాహల్‌పై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌కు బ్యాడ్ టైం నడుస్తుంది. ఫామ్ లో ఉన్నప్పటికీ భారత క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్న చాహల్ కు వ్యక్తిగత జీవితం అంత సాఫీగా లేనట్టు తెలుస్తోంది. అతని భార్య ధనశ్రీ వర్మతో త్వరలో విడాకులు తీసుకోబోతున్నా డనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఇంస్టాగ్రామ్ లో ధనశ్రీ వర్మ ఫోటీలు డిలీట్ చేయడంతో వీరిద్దరి మధ్య విడాకులకు మరింత బలం చేకూరింది. ఇదిలా ఉంటే చాహల్ కు మరో షాక్ తగిలింది. విజయ్ హజారే ట్రోఫీ కోసం అతడ్ని ఎంపిక చేయలేదు. హర్యానా నేడు (జనవరి 9) క్వార్టర్ ఫైనల్ లో బెంగాల్ తో తలబడుతుంది. కీలకమైన నాకౌట్ మ్యాచ్ లకు చాహల్ ను ఎంపిక చేయకుండా పక్కన పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసింది. చాహల్ తన భార్య ధనశ్రీ నుండి విడాకులు తీసుకుంటారనే అనే ఊహాగానాలు ఎక్కువయ్యాయి. ఈ కారణంగానే చాహల్ ను ఎంపిక చేయలేదనే వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తల్లో నిజం లేదని తేలిపోయింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ ప్రధాన స్పిన్నర్ చాహల్ ను పక్కన పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని హర్యానా క్రికెట్ అసోసియేషన్ అధికారి తెలిపారు. యువ స్పిన్నర్ పార్త్ వాట్స్‌కు ఎక్కువ అవకాశాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపాడు.

చాహల్ ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గత సీజన్ లో హర్యానా టైటిల్ గెలవడంతో చాహల్ కీలక పాత్ర పోషించాడు. 18 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం చాహల్ కు భారత జట్టులో చోటు దక్కడం కష్టంగానే కనిపిస్తుంది. టీ20 వరల్డ్ కప్ 2024 స్క్వాడ్ లో స్థానం దక్కినా అతనికి ఆడే అవకాశం రాలేదు. ఆ తర్వాత సెలక్టర్లు చాహల్ పూర్తిగా పక్కన పెట్టేశారు. భవిష్యత్ లోనూ చాహల్ భారత జట్టులోకి రావడం కష్టంగానే కనిపిస్తుంది. అతని వయసు 34 ఏళ్ళు కావడం దీనికి ప్రధాన కారణం. 34 ఏళ్ల చాహల్ ఇప్పటివరకు భారత్ తరఫున 72 వన్డేలు, 80 టీ20లు ఆడాడు. రెండు ఫార్మాట్లలో కలిపి 217 వికెట్లు పడగొట్టాడు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్.. భారత టాప్ ర్యాంకర్‌కు కఠినమైన డ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 పురుషుల సింగిల్స్ డ్రా విడుదలైంది. భారత స్టార్ ఆటగాడు సుమిత్ నాగల్ కు తొలి రౌండ్ లోనే కఠిన సవాలు ఏర్పడింది. సుమిత్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నం.25 టోమస్ మచాక్‌తో తలపడనున్నాడు. తొలి రౌండ్ లు గెలిస్తే 24 గ్రాండ్ స్లామ్స్ టైటిల్స్ విజేత జొకోవిచ్ తో తలపడే అవకాశం ఉంది. 27 ఏళ్ల నాగల్ ఏటీపీ ర్యాంకింగ్స్‌లో 98వ స్థానంతో మెయిన్‌డ్రాలో నేరుగా ప్రవేశించాడు. 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో నాగల్ రెండో రౌండ్ కు చేరుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ప్రపంచ నం.1 జానిక్ సిన్నర్ మొదటి రౌండ్‌లో నికోలస్ జార్రీతో తలపడనున్నాడు. జొకోవిచ్, అల్కరాజ్ ఒకే డ్రా లో ఉండడంతో స్థాయికి తగ్గట్టు ఆడితే సిన్నర్ ఫైనల్ కు చేరుకోవచ్చు. చారిత్రాత్మక 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం నొవాక్ జొకోవిచ్.. కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను పూర్తి చేయాలనే ఆశతో కార్లోస్ అల్కరాజ్ టైటిల్ గెలవాలనే లక్ష్యంగా బరిలోకి దిగనున్నారు. వీరిద్దరూ తొలి నాలుగు రౌండ్ లు దాటితే బ్లాక్‌బస్టర్ క్వార్టర్ ఫైనల్ పోరును వీరిద్దరి మధ్య చూడొచ్చు.

మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరీనా సబలెంకా వరుసగా మూడో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ నెగ్గాలని ఆరాటపడుతుంది. తొలి రౌండ్‌లో ఆమె 2017 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ స్లోన్ స్టీఫెన్స్‌తో తలపడనుంది. సెమీ-ఫైనల్‌లో ప్రపంచ నం.3 కోకో గౌఫ్‌తో సబాలెంకా కఠినమైన పరీక్ష ఎదురు కానుంది. ఐదు సార్లు గ్రాండ్ స్లామ్ విజేత ఇగా స్విటెక్ కాటెరినా సినియాకోవాతో ప్రారంభ రౌండ్‌లో తలపడుతుంది.

# ఛేజింగ్‌లో సంచలనం.. చివరి ఓవర్‌లో 30 పరుగులు కొట్టి గెలిసిపించిన నురుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 క్రికెట్ లో సంచలనం నమోదు చేసుకుంది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగపూర్ రైడర్స్ సంచలన ఛేజింగ్ తో అద్భుత విజయం సాధించింది. ఫార్చ్యూన్ బరిషల్ తో జరిగిన మ్యాచ్ లో చివరి ఓవర్ లో రంగపూర్ రైడర్స్ విజయానికి 26 పరుగులు కావాలి. ఈ దశలో రైడర్స్ కెప్టెన్ నురుల్ హసన్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కైల్ మేయర్స్ వేసిన ఈ ఓవర్ లో ఏకంగా 30 పరుగులు రాబట్టాడు. తొలి బంతికి సిక్సర్ కొట్టిన అతను.. ఆ తర్వాత వరుసగా రెండు ఫోర్లు బాదాడు. చివరి మూడు బంతుల్లో సమీకరణం 3 బంతుల్లో 12 పరుగులకు వచ్చింది. తొలి రెండు బంతులకు సిక్సర్, ఫోర్ కొట్టి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సిన దశలో సిక్సర్ కొట్టి బాది ఊహించని విజయాన్ని అందించాడు. 198 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కుషదిల్ షా (48), ఇఫ్తికార్ అహ్మద్ (48) భాగస్వామ్యంతో రంగాపూర్ మ్యాచ్ లోకి వచ్చింది. వీరిద్దరూ 91 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి విజయంపై ఆశలు రేకెత్తించారు. స్వల్ప వ్యవధిలో ఇద్దరూ ఔట్ కావడంతో మ్యాచ్ ఫార్చ్యూన్ బరిషల్ వైపు మళ్లింది. నురుల్ హసన్ పవర్ హిట్టింగ్ తో 7 బంతుల్లో 3 ఫోర్లు.. 3 సిక్సర్లతో 32 పరుగులు చేసి ఓడిపోయే మ్యాచ్ ను గెలిపించాడు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన ఫార్చ్యూన్ బరిషల్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 197 పరుగుల భారీ స్కోర్ చేసింది. కైల్ మేయర్స్ 29 బంతుల్లో 7 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. ఓపెనర్లు తమీమ్(40), శాంటో(41) రాణించారు.

## షార్ట్ డ్రెస్లో ఆరియానా ఎక్స్పోజింగ్



ఒకప్పుడు తెలుగు తెర పై లోకల్ అమ్మాయిల కు అవకాశాలు దొరకాలంటే చాలా కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం చాలా మంది యువతులు సినిమాల్లోనో షోలలోనో సీరియళ్లలోనో అవకాశాలు దక్కించుకుంటోన్నారు. అలాంటి వారిలో బోల్డు బ్యూటీ ఆరియానా గ్లోరీ ఒకరు. సెన్సేషనల్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ పుణ్యమా అని ఈ అమ్మడు అప్పట్లో ఫుల్ ఫేమస్ అయింది. మొదట్లో యూట్యూబ్ యాంకర్ గా చేసిన ఆరియానా గ్లోరీ.. బిగ్ బాస్ నాలుగో సీజన్ లోకి కంటెస్టెంట్గా వెళ్లి మరింత సెన్సేషన్ అయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా దూసుకుపోతోన్న ఈ పిల్ల.. వరుసగా సినిమా షోలు చేస్తూ సత్తా చాటుతోంది. ముఖ్యంగా బిగ్ బాస్ బజ్ బిగ్ బాస్ నాన్ స్టాప్ బీబీ జోడీ షోల తో ఆరియానా గ్లోరీ తన క్రేజ్ను రెట్టింపు చేసుకుందని చెప్పుకోవచ్చు. కెరీర్ పరంగా సక్సెస్ఫుల్ గా దూసుకుపోతోన్న ఆరియానా గ్లోరీ.. సోషల్ మీడియాలోనూ అదే రీతిలో హడావిడి చేస్తోంది. ఇందులో భాగంగానే నిత్యం ఈ అమ్మడు ఫొటోనో వీడియోనో రీల్స్ను ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేస్తూనే ఉంటోంది.

# యువ నటులు వరస్ట్.. పాత తరమే బెస్ట్.. హీరోయిన్ కామెంట్



పరిశ్రమలో పురుషాధిక్యాన్ని ప్రశ్నించే కథానాయికల్లో మలయాళీ కథానాయిక పార్వతి తిరుమోతు పేరు రెగ్యులర్ గా వినిపిస్తుంది. వీలున్న ప్రతి వేదికపైనా మేల్ డామినేషన్ ని నిలదీసేందుకు పార్వతి వెనకాడరు. గతంలో హేమ కమిటీ ఆరోపణల అనంతరం అమ్మా (మలయాళ ఆర్టిస్టుల సంఘం) అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన సూపర్ స్టార్ మోహన్ లాల్ ని కూడా పార్వతి వదిలిపెట్టలేదు. అంత పెద్ద హీరోపైనా ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు యువతరం నటీనటులపై ఓ ఈవెంట్లో ఈ భామ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిగ్గా మారాయి. ఇంతకీ పార్వతి ఏమని కామెంట్ చేసారు? అంటే....

పాత తరం తారలతో పోలిస్తే నేటితరం నటీనటులు వరస్ట్ అని పార్వతి వ్యాఖ్యానించారు. మలయాళ యువ నటులు సోమరితనం, నిరాశను ప్రదర్శిస్తారని విమర్శించారు. వయనాడ్ లిటరేచర్ ఫెస్టివల్‌లో పార్వతి మాట్లాడుతూ.. యువ నటులకు ఇండస్ట్రీ లో ఏం జరుగుతుందో అంతా తెలుసు కానీ అసమాన అవకాశాల కారణంగా అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. సాహితీ ఉత్సవంలో ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్‌తో మాట్లాడిన పార్వతి తిరువోతు ప్రస్తుత తరం నటీనటుల వైఖరి చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. పాత తరం పితృస్వామ్య వ్యవస్థ స్త్రీద్వేషంతో ప్రభావితమవుతుండగా, యువ తరం నటులు కొన్ని ఇతర కారణాల వల్ల నిరాశకు గురవుతున్నారని అన్నారు. పాత తరం అనుభవిస్తున్న ప్రయోజనాలను అందుకోలేక నేటితరం నిరాశకు గురవుతున్నారని వ్యాఖ్యానించారు."ఆల్ఫా మగ భావనలతో కొన్ని పెద్ద సినిమాలు తీసారు .. మహిళల గురించి పాత భావనలను తిరిగి తీసుకురావడానికి ఇలాంటివి తీసారు" అని పార్వతి తిరువోతు అన్నారు. తాను గతంలో ఓ సినిమా చూశానని, భవిష్యత్ లో మళ్లీ ఇలాంటి వారితో కలిసి పనిచేయాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందానని వ్యాఖ్యానించారు. కొన్ని హై బడ్జెట్ చిత్రాలు పురుషాధిక్యాన్ని ప్రదర్శించి, స్త్రీద్వేషాన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నాయని తన స్పీచ్ లో హైలైట్ చేసారు పార్వతి. మలయాళ బ్యూటీ పార్వతి తిరుమోతు ఇటీవల తంగలన్ చిత్రంలో కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.

## సంయుక్త మీనన్ అద్భుతమైన లుక్స్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com